ప్రజాశక్తి

సోమవారం 22 ఏప్రిల్ 2024 | 8 పేజీలు

కర్నూలు | నంద్యాల

ఆలూరులో ద్విముఖ పోటీ

- మూడు సార్లు ఎమ్మెల్యేగా ఈరన్న
- రెండు సార్లు జయరాం, మారెప్ప విజయం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ద్విముఖ పోటీ నెలకొననుంది. టిడిపి, వైసిపి హోరాహోరీగా తలపడనున్నాయి. కాంగ్రెస్ కూడా బరిలో ఉంది. ఆ నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా మసాల ఈరన్న, రెండు సార్లు ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం, మారెప్ప విజయం సాధించారు...

పునర్విభజనకు ముందున్న ఆలూరు, హోళగుంద, హాలహర్వి, చిప్పగిరి మండలాలు ఆలూరు నియోజకవర్గంలోనే కొనసాగుతున్నాయి. ఆస్పరి మండలానికి చెందిన 12 గ్రామాలు గతంలో ఈ నియోజకవర్గంలో ఉండేవి. 8 గ్రామాలు పత్తికొండ నియోజకవర్గంలో ఉండేవి. పునర్విభజనలో ఆస్పరి మండలం మొత్తాన్ని ఆలూరు నియోజకవర్గంలో చేర్చారు. గతంలో దేవనకొండ మండలానికి చెందిన 6 గ్రామాలు పత్తికొండ నియోజకవర్గంలో, 9 గ్రామాలు డోన్ నియోజకవర్గంలో ఉండేవి. పునర్విభజనలో దేవనకొండ మండలం మొత్తాన్ని ఆలూరు నియోజకవర్గంలో కలిపారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత ఆలూరు నియోజకవర్గం జనరల్‌గా మారింది. ఆలూరులో ఈ ఎన్నికల్లో ద్విముఖ పోటీ నెలకొననుంది. టిడిపి తరపున బి.వీరభద్ర గౌడ్, వైసిపి తరపున బుసినే విరూపాక్షి బరిలో ఉన్నారు. కాంగ్రెస్ తరపున నవీన్ కిశోర్ కూడా బరిలో ఉన్నారు. ప్రధానంగా టిడిపి, వైసిపిల మధ్య పోటీ ఉండనుంది. తుది ఓటర్ల జాబితా లెక్కల ప్రకారం ఆలూరు నియోజకవర్గంలో మొత్తం 2,53,927 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 1,27,600 మంది పురుష ఓటర్లు, 1,26,273 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 54 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కోట్ల సుజాతమ్మపై వైసిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం 39,896 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆయనకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కింది. కార్మిక శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. 2014

వార్త 3లో

బిజెపిని ఎదుర్కొనే శక్తి కమ్యూనిస్టులకే ఉంది

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

జాతీయస్థాయిలో మతోన్మాద బిజెపిని ఎదుర్కొనే శక్తి కమ్యూనిస్టులకే ఉందని సిపిఎం కేంద్రమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ అన్నారు. అందులో సిపిఎం నికరంగా పోరాడుతోందని అన్నారు. పాణ్యం నియోజకవర్గంలోని మైనార్టీ ముఖ్యమైన కార్యకర్తల సమావేశం ఆదివారం ఎస్ఎండి షరీఫ్ అధ్యక్షతన వీకర్ సెక్షన్ కాలనీలో నిర్వహించారు. ఎంఎ.గఫూర్ మాట్లాడుతూ పదేళ్లుగా బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో

వార్త 3లో

మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్

నేడు సిపిఎం అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

పాణ్యం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి డి. గౌస్ దేశాయ్ సోమవారం ఉదయం 10గంటలకు నామినేషన్ వేయనున్నారు. నామినేషన్‌కు ముందు కల్లూరు చెన్నమ్మ సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు ప్రదర్శన సాగుతుందని సిఐటియు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు పిఎస్ రాధాకృష్ణ, ఎండిఅంజిబాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ర్యాలీలో అభ్యర్థి వెంట ప్రజానాట్యమండలి కళాకారులు, డప్పు కళాకారులు, ఆటపాట, విన్యాసాలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీ చెన్నమ్మ సర్కిల్ నుండి బయలుదేరి ,ఐటిసి, కృష్ణానగర్, బిర్లా కాంపౌండ్, మీదుగా కలెక్టరేట్ వరకు సాగుతుంది. అనంతరం కలెక్టరేట్లో పాణ్యం సిపిఎం అభ్యర్థి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేస్తారు. నగరంలోని ఓల్డ్ సిటీ, న్యూ సిటీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల కార్యకర్తలు కార్మికులందరూ సిఐటియు ఓల్డ్ సిటీ, న్యూ సిటీ కమిటీ కార్మికులందరూ యాజమానులకు చెప్పి సోమవారం మధ్యాహ్నం వరకు

వార్త 3లో

ప్రశాంతంగా 'మోడల్' ప్రవేశ పరీక్ష

- మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎంవి.కృష్ణారెడ్డి

వార్త 8లో

గూండా, హత్యా రాజకీయాలను తిరస్కరించండి

- నందికొట్కూరు సభలో వైఎస్.షర్మిల

ప్రజాశక్తి - నందికొట్కూర్ టౌన్/పగిడ్యాల

మంచి చేసే వ్యక్తి కావాలా..? గుండా, హత్యా రాజకీయాలు చేసే వారు కావాలో తేల్చుకోవాలని నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలను ఎపిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల కోరారు. మంచి చేసే ఆర్థర్ లాంటి వ్యక్తిని ఆదరించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ న్యాయ యాత్రలో భాగంగా ఆదివారం ఇండియా వేదిక ఆధ్వర్యంలో కర్నూలులో రోడ్డుషో నిర్వహించారు. నందికొట్కూరు పటేల్ సెంటర్‌లో రోడ్‌షో, బహిరంగ సభ నిర్వహించారు. అంతకుముందు కర్నూలు నుండి నందికొట్కూరు నియోజకవర్గంలోని బ్రాహ్మణ కొట్కూర్ గ్రామంలోకి వైఎస్ షర్మిల ప్రవేశించగానే ప్రజలు ఘన స్వాగతం పలికారు. క్రేన్‌తో గజమాలను వేసి సత్కరించారు. అక్కడి నుంచి ర్యాలీగా నందికొట్కూరు పట్టణానికి

వార్త 3లో

నందికొట్కూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక దృష్టి

- రూ.3.99 కోట్లతో ప్రణాళికలు
- ప్రజాశక్తితో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ మనోహర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య సంస్థ ఎస్ఈ మనోహర్ పేర్కొన్నారు. జిల్లాలో నీటి సమస్య ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలో ఎన్ని మండలాల్లో తాగునీటి సమస్య ఉందో గుర్తించి వాటి పరిష్కారానికి రూ.3.99 కోట్ల వ్యయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇప్పటికే ఏఏ గ్రామాల్లో నీటి సమస్య ఉంది అనే అంశాలను గుర్తించినట్లు మనోహర్ ప్రజాశక్తి నిర్వహించిన ముఖాముఖిలో తెలిపారు...

జిల్లాలో ఎన్ని మండలాల్లో తాగునీటి కొరత ఉంది..?

ఎస్ఈ : జిల్లాలో 7 మండలాల్లో నీటి సమస్య ఉంది. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నాం.

వార్త 3లో

నంద్యాల జిల్లాలో వర్షం

- అవుకు, పాణ్యంలో గాలివాన బీభత్సం - నేలరాలిన మామిడి కాయలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్/అవుకు/పాణ్యం

నంద్యాల జిల్లాలోని నంద్యాల, అవుకు, పాణ్యం మండలాల్లో ఆదివారం వర్షం కురిసింది. నంద్యాల పట్టణంలో ఎండ వేడిమి, ఉక్కపోతతో అల్లాడి పోతున్న ప్రజలకు సాయంత్రం ఓ మోస్తారు వర్షం పడటంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. **అవుకు :** అవుకు మండలంలోని మెట్టుపల్లె గ్రామంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. మామిడి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతు నాగన్న వాపోయాడు. శనివారం రాత్రి గాలివాన బీభత్సానికి మామిడి తోటలో కాయలు గాలికి రాలిపోవడంతో పాటు కొన్ని చెట్లు విరిగి పడ్డాయి. పంట చేతికి వస్తున్న తరుణంలో అకాల గాలికి తోడు వడగండ్ల

వార్త 3లో

మెట్టుపల్లెలో నేలరాలిన మామిడి కాయలు

నేడు సిపిఎం అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పాణ్యం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి డి. గౌస్ దేశాయ్ సోమవారం ఉదయం 10గంటలకు నామినేషన్ వేయనున్నారు. నామినేషన్‌కు ముందు కల్లూరు చెన్నమ్మ సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు ప్రదర్శన సాగుతుందని సిఐటియు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు పిఎస్ రాధాకృష్ణ, ఎండిఅంజిబాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ర్యాలీలో అభ్యర్థి వెంట ప్రజానాట్యమండలి కళాకారులు, డప్పు కళాకారులు, ఆటపాట, విన్యాసాలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీ చెన్నమ్మ సర్కిల్ నుండి బయలుదేరి ,ఐటిసి, కృష్ణానగర్, బిర్లా కాంపౌండ్, మీదుగా కలెక్టరేట్ వరకు సాగుతుంది. అనంతరం కలెక్టరేట్లో పాణ్యం సిపిఎం అభ్యర్థి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేస్తారు.నగరంలోని ఓల్డ్ సిటీ ,న్యూ సిటీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల కార్యకర్తలు కార్మికులందరూ సిఐటియు ఓల్డ్ సిటీ, న్యూ సిటీ కమిటీ కార్మికులందరూ యాజమానులకు చెప్పి సోమవారం మధ్యాహ్నం వరకు పని పూర్తిగా బంద్ చేసుకొని ఉదయం10:00 గంటలలోపు కల్లూరు చెన్నమ్మ సర్కిల్ దగ్గరకు చేరుకోవాలన్నారు. హమాలీ కార్మికులు, ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

కవిత్వానికి వానంటే ఇష్టం

-ప్రముఖకవి అనిల్ డానీ - తెలుగు వెంకటేష్ రెయిన్ కేఫ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్ : వాన కన్నీళ్ళు తాగి మనం బతుకుతున్నామని మనిషి జీవనాన్ని వానతో ముడిపెట్టి చెప్పటం గొప్పకవిత్వ పదచిత్రానికి నిదర్శనమని ప్రముఖకవి అనిల్ డానీ అన్నారు. ఆదివారం ఉదయం రాయలసీమ ప్రచురణలు ఆధ్వర్యంలో తెలుగు వెంకటేష్ రెయిన్ కేఫ్ కవిత్వం ఆవిష్కరణ సభ లలితకళాసమితి నిర్వహించారు. పుస్తకాన్ని విజయవాడకు చెందిన ప్రముఖకవి బండ్లమాధవరావూ ఆవిష్కరించారు. కవి కెంగారమోహన్ సభాధ్యక్షులుగా వ్యవహరించిన ఈ సభలో డానీ మాట్లాడుతూ ఏ చినుకుల ప్రేమకు మనిషి జీవితకాలమంతా మోకరిల్లి ఉన్నాడోనని కవివాన గూర్చి అభివ్యక్తీకరిస్తా డన్నారు. చినుకంటే మెతుకని, మెతుకంటే మనిషని, మనిషంటే చరిత్రని మరచిన పాఠం మరొక్కసారి చదువుకుందామంటూ కవి కవిత్వం ద్వారా జీవన తాత్వికతను చెబుతాడన్నారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ కవిత్వం వస్తు వైవిధ్యంగా సాగుతుందని అభివ్యక్తిప్రధానంగా కవిత్వప్రయాణం ఉందన్నారు. వానను అన్ని కోణాల్లో కవితాత్మకంగా కవి స్పృశించారన్నారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రముఖకవి బండ్ల మాధవరావు మాట్లాడుతూ వాన సీతాకోక రెక్కలతో అచ్చుమాపాపలా ఎగురుతోందని, వర్షం పల్లెలను అనాథలుగా వదిలేసిందని కవి చెప్పడం అనిర్వచనీయ మన్నారు. విశిష్ట అతిథిగా వచ్చిన శ్రీశ్రీ ప్రింటర్స్ అధినేత విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నలభై ఏళ్ళ సుదీర్ఘ సాహిత్య ప్రస్థానంలో భిన్నమైన కవిత్వాన్ని చూస్తున్నానని ఇటీవలి కాలంలో యువకవులు గొప్పకవిత్వం

రెయిన్ కేఫ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

రాస్తున్నారన్నారు. కవిత్వం ద్వారా సమాజాన్ని పురోగామి దిశలో పయనింపజేయడం సాధ్యమౌతుందన్నారు. సమన్వయకర్తగా వ్యవహరించిన కథారచయిత మారుతీ పౌరోహితం మాట్లాడుతూ తమ ప్రచురణల్లో సీమ అస్తిత్వపరిమళాలను వెదజల్లే రచనలను రచయితలను ప్రోత్సహిస్తామన్నారు. కవి వెంకటేష్ కవిత్వం లోతుల్లోంచి రాస్తాడన్నారు. కవి వెంకటేష్ మాట్లాడుతూ ఏడాదికొక రచనగా నా కవిత్వ పరంపర కొనసాగుతుందని, రాయడం కంటే చదవడమే ఆసక్తి ఎక్కువన్నారు. నంది అవార్డుగ్రహీత మహమ్మద్‌మియా వానపాటతో సభ ప్రారంభమైంది. సభలో కవులు ఇనాయతుల్లా, పాణి, సారథి, కల్యాణదుర్గం స్వర్ణలత, ఏవి రెడ్డి, చౌశా, దార్ మురళి, షఫి, జంధ్యాల రఘుబాబు, ఆవుల చక్రపాణీ యాదవ్ ,యుటిఎఫ్ జిల్లా నాయకులు డి.రాములు తదితరులు పాల్గొన్నారు.

చస్తే ఆరడుగుల జాగా కరువే

టి.రాముడు నాయకత్వంలో వీకర్ సెక్షన్ కాలనీలో సిపిఎం అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

తాగునీటి కష్టాలు తీరని కల్లూరు కాలనీలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కల్లూరు ప్రాంతం కార్పొరేషన్‌లో విలీనమై రెండు దశాబ్దాలు గడిచిన మనుషులు చేస్తే ఆరడుగుల జాగా, రోజు తాగునీరు కరువే అన్న విధంగా ఉన్నాయని సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి .రాముడు అన్నారు . ఆదివారం కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని పాణ్యం నియోజకవర్గం కల్లూరు కాలనీలలో ఉన్న ప్రజలకు తాగునీటి కష్టాలు తీరాలంటే ఇండియా కూటమి బలపరుస్తున్న సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని సిపిఎం పార్టీ న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు అన్నారు. 37వ వార్డులో సిపిఎం అభ్యర్థి డి. గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు. డి.లక్ష్మన్న, పి.చంద్రయ్య, ఎం.జమ్మన్న ,ఎం.జానీ, కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం. భాస్కర్ , సిపిఐ పార్టీ నాయకులు ఎస్.రహిమాన్, అబ్దుల్లా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులకు ప్రజలు తాము పడుతున్న అనేక బాధల గురించి వివరించారు. రెండు రోజులకు మూడు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని, చనిపోతే పూడ్చేందుకు స్మశాన వాటిక కూడా లేదని, డ్రైనేజీ కాలువలు పొంగిపొర్లుతున్నాయని పట్టించుకునే నాథుడే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ కల్లూరు కాలనీలు కార్పొరేషన్‌లో విలీనమై 25 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ రోజు మంచినీళ్లు తాగలేని దుస్థితి ఏర్పడిందని దీనికి కారణం అధికారంలో ఉండే పార్టీనే అన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కావాలన్నా, 40వేల జనాభా కలిగిన వీకర్ సెక్షన్ కాలనీ ప్రజలకు స్మశాన వాటిక సమస్య పరిష్కారం కావాలన్నా పారిశుధ్య సమస్యను పరిష్కారం చేయాలన్నా సిపిఎం అభ్యర్థి డి .గౌస్ దేశాయ్ సుత్తి కొడవలి,నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వార్డు కార్యకర్తలు సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థులకు బి-ఫారాలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షురాలు సిత్ర సత్యనారాయణమ్మ రీజినల్ కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా వైసిపి ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థులకు బి-ఫారమ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా బాధ్యతలు అప్పగించి తమ చేతుల మీదుగా బి-ఫామ్ పత్రాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 2019లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎలాగైతే వైసిపి క్లీన్ స్వీప్ చేసిందో మళ్ళీ ఇపుడు క్లీన్ స్వీప్ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. కర్నూలు జిల్లా ప్రజలు వైసిపి అభ్యర్థులను వై.యస్ జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. మళ్లీ పార్టీ అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని అన్నారు.

ఎపిటిఎఫ్ నూతన కమిటీతో ప్రమాణం చేయిస్తున్న రాష్ట్ర నాయకులు

ఎపిటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

ఎపిటిఎఫ్ జిల్లా నూతన కమిటీని ఆదివారం నాడు ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఇస్మాయిల్ మరియానందంలను ఎన్నికయ్యారు. నగరంలోనిస్థానిక బ్రహ్మ రెడ్డి ప్రజా వైద్యశాల కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడుహృదయ రాజు, రాష్ట్ర కార్యదర్శి నగరి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు గౌరవ అధ్యక్షులుగా కమలాకర్ రావు ,అదనపు ప్రధాన కార్యదర్శిగా పివి శేషయ్య సహాయ అధ్యక్షుడిగా స్వామినాథన్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్లు వివిధ మండలాల నుండి ఎపిటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

అభ్యర్థి ఎవరైనా కష్టపడి పని చేయాలి

ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల సూచన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఎంపికపై ఆదివారం పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల సూచించారు. ఆదివారం ఆమె కర్నూలు ముఖ్యనాయకులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా కాంగ్రెస్ నేతలు పార్టీలో పనిచేసిన వారికి మాత్రమే అభ్యర్థిగా ప్రకటించాలని షర్మిలను కోరారు. పార్టీ జెండా మోసిన వారికి మాత్రమే సీట్ కేటాయించాలన్నారు. అభ్యర్థిని ఎవరిని ప్రకటించినా అందరూ ఒకదాటిపై ఉండి కష్టపడి పని చేయాలని అన్నారు. అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు.

ఇంటింటి ప్రచారంలో బొగ్గులి సుధారాణి

ప్రజాశక- కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం మామిదాలపాడు గ్రామంలో కొడుమూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్‌రెడ్డి ఆదేశానుసారం కొడుమూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి సతీమణి సుధారాణి ప్రతి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరించారు. విష్ణుసేన అధ్వర్యంలో చేపట్టిన పలు సేవ కార్యక్రమాలు ప్రజలకి వివరించారు. అనంతరం సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రం అందజేశారు. యువతకు రూ20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లేదా నెలకు రూ,3000 నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. స్కూల్ వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15000 ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తామన్నారు. ప్రతి మహిళకి నెలకి రూ.1500 ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. మహిళలకి రాష్ట్రమంతటా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. యువకుడు విద్యావంతుడు, ఉత్సహవంతుడు బొగ్గుల దస్తగిరి నియోజకవర్గ అభివృద్ధికై తనకున్న ముందుచూపు, నిత్యం ప్రజలమధ్య ఉండే వాడని ప్రజలు పూర్తిగా నమ్ముతున్నారని కార్యకర్తలు పేర్కొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కు 17వేల దరఖాస్తులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలో పోస్టల్ బ్యాలెట్‌కు దాదాపుగా 17 వేల దరఖాస్తులు వచ్చాయని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు. ఇంకా దరఖాస్తు చేసుకునే వారు సోమవారం లోగా చేసుకోవాలని పేర్కొన్నారు. ఆదివారం ఆమె ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగం పై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నూతనంగా జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న వారి దరఖాస్తులను ఏప్రిల్ 28వ తేదిలోపు పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ద్వారా సేకరించి విజయవాడకి పంపిస్తామన్నారు.. మే2న విజయవాడకు అన్ని జిల్లాల వారు రావడం జరుగుతుందన్నారు. అక్కడ దరఖాస్తులను ఎక్స్చేంజ్ చేసుకోవడం భాగంగా మన జిల్లా దరఖాస్తులను ఇచ్చారు. మే 10న విజయవాడకు వెళ్లి ఏ జిల్లాకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లను ఆ జిల్లాల కౌంటర్స్‌లో ఇచ్చి, అక్కడ మన జిల్లాకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లు తీసుకొని వచ్చి నియోజకవర్గాల వారీగా విభజించి పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తుల కోసం వారి ఓటు ఉన్న నియోజకవర్గంలో ఫెసిలిటెషన్ ఏర్పాటు చేస్తామన్నారు. అక్కడే వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. మే3వ తేదిలోపు ఇవిఎంల కమీషనింగ్ పూర్తి చేయాలన్నారు. 8వ తేది నాటికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా అత్యవసర సర్వీసుల్లో ఉన్న వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఓటర్‌కు ఎస్ఎంఎస్ ద్వారా వివరాలు తెలిపామన్నారు. ఇంకా, హోమ్ ఓటింగ్‌కు సంబంధించి 22వ తేది చివరి తేదీ కాబట్టి అందుకు తగినట్లుగా వారి నుంచి అంగీకారం తీసుకొని రేపటి లోపు పూర్తి చేయాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.

కేతవరంలో సిపిఎం ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పాణ్యం నియోజకవర్గం అసెంబ్లీ సిపిఎం అభ్యర్థి డి గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ కోరారు. ఓర్వకల్ మండలం కేతవరం గ్రామంలో ఆదివారం సిపిఎం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా జి. రామకష్ణ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై భారాలను మోపుతున్నాయని విమర్శించారు. వారిని అసెంబ్లీ,లోక్ సభ ఎన్నికల్లో ఓడించి ప్రజలు తగినబుద్ధి చెప్పాలని కోరారు. మతోన్మాద బిజెపితో అంట కాగిన టిడిపి, జనసేన కూటమిని ఓడించాలని ప్రజలను కోరారు. పాణ్యం నియోజకవర్గంలో ప్రజల తరఫున పోరాటాలను నిర్వహించిన ఘనత సిపిఎంకే ఉందని అన్నారు. పరిశ్రమల వల్ల భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇప్పించడంలో సిపిఎం నిర్వహించిన పోరాటాల వలన బాధిత రైతులకు న్యాయం జరిగిందని అన్నారు. కేతవరం గ్రామంలో కూడా సిపిఎం కార్మికులు, రైతుల సమస్యల పైన పోరాటాలు

ప్రచారంలో జి.రామకృష్ణ, తదితరులు

నిర్వహించి ప్రజల పక్షాన నిలిచిందని అన్నారు. పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గానికి సిపిఎం మొదటిసారి పోటీ చేస్తుందని, సిపిఎం కు ఓటు వేసి సహకరించాలని గ్రామస్తులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జి.మధు, శాఖ కార్యదర్శి జి. శ్రీధర్, నాయకులు బి.వెంకటేశ్వర్లు, రంగస్వామి, నాగరాజు, వెంకటస్వామి, బుగ్గ రాముడు, మద్దిలేటి, శేషాద్రి, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

గూండా, హత్యా రాజకీయాలను తిరస్కరించండి

మొదటి పేజీ తరువాయి.. చేరుకున్నారు. బస్టాండ్ నుంచి కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వైఎస్.షర్మిలకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నందికొట్కూరు పటేల్ సెంటర్ సభలో వైఎస్.షర్మిల మాట్లాడుతూ... ఐదేళ్లుగా ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఆర్థర్ 58 సార్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అపాయింట్‌మెంట్ అడిగితే ఒక్కసారి కూడా ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నిలబెడతానని చెప్పి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేశారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలు అంటే ఎంతో అభిమానమని, రైతులను నెత్తిన పెట్టుకొని పూజించారని అన్నారు. నేడు రాజకీయాలు చూస్తుంటే విసుగొస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థర్ లాంటి మంచి వ్యక్తి నా దగ్గరికి వచ్చి రాజకీయాలు వద్దని అన్నాడని, అలా కాదన్నా జగన్మోహన్ రెడ్డి నిన్ను నాయకుడుని చేయలేదన్నా రాజశేఖర్ రెడ్డి నిన్ను నాయకుడిగా చేశారని అన్నానన్నారు. సొంత చిన్నానే హత్య చేసిన వ్యక్తికి దగ్గరుండి టికెట్టు ఇవ్వడం, హత్యా రాజకీయాలు చేస్తున్న వ్యక్తులకే జగన్మోహన్ రెడ్డి టికెట్లు ఇస్తున్నారని అన్నారు. ఐదేళ్ళు చంద్రబాబు, ఐదేళ్ళ జగన్మోహన్ రెడ్డి పరిపాలించినలో ప్రత్యేక హోదా కోసం ఒక్కసారైనా ఉద్యమం చేశారా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు బిజెపితో పొత్తు పెట్టుకుంటారు, జగన్ బిజెపితో దోస్తీ చేస్తారని మన రాష్ట్రంలో రాజకీయ ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తొగూరు ఆర్థర్ మాట్లాడుతూ ఐదేళ్లలో వైసిపి ఎమ్మెల్యేగా ఎన్నో అవమానాలు నరకాన్ని అనుభవించానని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డిపై ఉన్న అభిమానంతోనే ఈ అవమానాలు భరించానని అన్నారు. ఈ ఐదేళ్లలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ఎంతో సేవ చేశానని అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు సలహాలు సూచనలు ఇచ్చి నిత్యం ప్రజల మధ్యనే ఉండేవాడినని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అర్ధరాత్రి సమయంలోనైనా పలికే వాడినని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశానన్నారు. ప్రజల కోసం నా ప్రాణమైన ఇస్తానని ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

దేశంలో మతోన్మాదుల రాజ్యం నడుస్తుంది: సిపిఎం

దేశంలో మతోన్మాదుల రాజ్యం నడుస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు అన్నారు. పటేల్ సెంటర్లో ఇండియా వేదిక లో భాగంగా న్యాయ్ యాత్ర సభలో ఎం.నాగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్రంలో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని చెప్పారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా విధానాలను అవలంబిస్తుందని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి పది సంవత్సరాలు పూర్తవుతున్నా నరేంద్ర మోడీ పట్టించుకోకపోవడం చాలాబాధాకరమన్నారు. మద్దతు ధర వంటి న్యాయమైన డిమాండ్లతో రైతులు ఢిల్లీలో ధర్నాలు చేస్తుంటే వాళ్లపై కాల్పులు జరిపి మోడీ ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి గ్యాస్ పెట్రోల్ ధరలు నిత్యవసరవసులు ధరలు పెంచి పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మోడీ నిమ్మకు నీరెత్తిన వివరించడం సరికాదని అసహనం వ్యక్తం చేశారు. ఇండియా వేదిక మద్దతుతో నందికొట్కూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తొగురు ఆర్థర్, నంద్యాల ఎంపి అభ్యర్థిగా లక్ష్మీ నరసింహ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. సిపిఎం నాయకులు పక్కీరిసాహెబ్, గోపాలకృష్ణ, భాస్కర్ రెడ్డి, ఈశరమ్మ, హుసేనమ్మ, మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి, టిడిపి, వైసిపిలను ఓడించండి: షరీఫ్

మతోన్మాద బిజెపి, దానితో జతకట్టిన టిడిపి, వైసిపిలను ఓడించాలని సిపిఎం నగర నాయకులు ఎస్ఎండి .షరీఫ్ ప్రజలను కోరారు. కర్నూలు గడియారం హాస్పిటల్ వద్ద నిర్వహించిన రోడ్‌షోలో ఎస్ఎండి షరీఫ్ మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని , రాజ్యాంగాన్ని కాపాడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అందుకే ఇండియా వేదిక బలపరిచే కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఆలూరులో ద్విముఖ పోటీ

మొదటి పేజీ తరువాయి.. ఎన్నికల్లోనూ టిడిపి అభ్యర్థి బి.వీరభద్రగౌడ్‌పై గుమ్మనూరు జయరాం 1,919 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరఫున గుమ్మనూరు జయరాం పోటీ చేసి ఓడిపోయారు. కాంగ్రెస్ అభ్యర్థి నీరజారెడ్డి 37,277 ఓట్లతో గెలుపొందారు. ఆమె అంతకుముందు పత్తికొండలో పోటీ చేసి ఓడిపోయారు. ఈమె మాజీ ఎమ్మెల్యే శేషిరెడ్డి భార్య. శేషిరెడ్డిని ప్రత్యర్థులు హతమార్చారు. మహాకూటమిలో భాగంగా సిపిఐ తరఫున పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఆలూరు నియోజకవర్గానికి 15 సార్లు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్, కాంగ్రెస్.ఐ కలిసి తొమ్మిది సార్లు, టిడిపి మూడు సార్లు, వైసిపి రెండు సార్లు, ఒక సారి స్వతంత్రులు గెలిచారు. ఆలూరు నుంచి మసాల ఈరన్న మూడు సార్లు గెలిచారు. ఆయన జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఆలూరులో ఒక సారి గెలిచిన రాజారత్నరావు కోడుమూరులో మరో సారి గెలుపొందారు. 1962లో ఇక్కడ నుంచి లక్ష్మీకాంతరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలూరు నుంచి రెండు సార్లు గెలిచిన మూలింటి మారెప్ప వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో సభ్యునిగా పని చేశారు. అయితే ఒక జడ్‌పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడి పోయినందుకు ఆయన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తరువాత ఆలూరు సీటు జనరల్‌గా మారడంతో మారెప్పకు టికెట్ దక్కలేదు. ఇక్కడ ఒక సారి గెలిచిన హెచ్.రామలింగారెడ్డి ఆదోనిలో మరో సారి గెలుపొందారు.

నేడు సిపిఎం అభ్యర్థి నామినేషన్

మొదటి పేజీ తరువాయి.. పని పూర్తిగా బంద్ చేసుకొని ఉదయం10:00 గంటలలోపు కల్లూరు చెన్నమ్మ సర్కిల్ దగ్గరకు చేరుకోవాలన్నారు. నామినేషన్ కార్యక్రమానికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి, రాంభూపాల్, కాంగ్రెస్ పార్టీ కర్నూల్ నంద్యాల జిల్లాల అధ్యక్షులు బాబురావు, లక్ష్మీ నరసింహ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు కె.జగన్నాథం, శ్రీనివాసరావు, మహేష్ పాల్గొంటారన్నారు. హమాలీ కార్మికులు, ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

నంద్యాల జిల్లాలో వర్షం

మొదటి పేజీ తరువాయి.. వాన పడటంతో పంట తీవ్రంగా నష్టపోయామని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు ఎకరాల్లో సాగు చేసిన మామిడి పంటకు అధికంగా నష్టం వాటిల్లిందని రైతు తెలిపాడు. అధికారులు మామిడి పంటకు జరిగిన నష్టాన్ని పరిశీలించి తగిన న్యాయం చేయాలని బాధిత రైతు విజ్ఞప్తి చేశాడు. **పాణ్యం :** పాణ్యంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షం కారణంగా అన్నదాతకు అపార నష్టం మిగిలింది. పొలాల్లో వుండే వరి పైరు గాలికి ఒరిగి పోయింది. మామిడి కాయలు రాలిపోయి మామిడి రైతుకు నష్టం మిగిలింది.

తాగునీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి..

ఎన్ని మండలాల్లో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు?

ఎస్ఈ : ఏడు మండలాల్లో ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నాం. డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, మిడ్తూరు, ఆత్మకూరు, గడివేముల, పాణ్యం మండలాల్లో ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నాం.

ఎన్ని గ్రామాల్లో ఈ నీటి సమస్య ఉంది?

ఎస్ఈ : 228 గ్రామాల్లో నీటి సమస్య రావచ్చని గుర్తించాం...వాటికీ సంబంధించి 62 గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుంది.

జిల్లాలో బోర్లు ఎన్ని ఉన్నాయి? వాటిలో మరమ్మతులకు గురయినవి ఎన్ని?

ఎస్ఈ : నంద్యాల జిల్లాలో 5,232 బోర్లు ఉన్నాయి.. అందులో 4,645 బోర్లు పనిచేస్తున్నాయి. 554 సీజనల్ బోర్లు ఉన్నాయి. పని చేయనివి 160, సీజనల్ గా 394 ఉండగా, రిపేర్ 24 బోర్లు ఉన్నాయి. గ్రామ పంచాయితీలకు 15వ ఫైనాన్స్ కింద నిధులు విడుదల చేయడం జరిగింది. ఆ నిధులతో బోర్లను మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుంది.

సీపీడబ్ల్యూస్ స్కీమ్ కింద ఎన్ని పథకాలు నడుస్తున్నాయి?

ఎస్ఈ : జిల్లాలో సీపీడబ్ల్యూస్ పథకం కింద 27 స్కీమ్‌లు నడుస్తున్నాయి. ఈ స్కీంలు బాగానే పని చేస్తున్నాయి. అయితే కెసి కెనాల్‌లో నీళ్లు లేకపోవడంతో నంద్యాల, గోస్పాడు మండలాల స్కీమ్‌లు పని చేయడం లేదు.

తాగునీటి సమస్యపై జిల్లా స్థాయిలో ఈ వేసవిలో ఎన్ని సమీక్షలను అధికార యంత్రాంగం నిర్వహించింది?

ఎస్ఈ : తాగు నీటి సమస్య పైన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక్కసారి సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఆ సమావేశాల్లోనే నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించడం, అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అందుకు అనుగుణంగానే జిల్లా గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య సంస్థ సిబ్బంది పని చేస్తున్నారు.

బిజెపిని ఎదుర్కొనే శక్తి కమ్యూనిస్టులకే ఉంది

మొదటి పేజీ తరువాయి.. పాటు మతోన్మాద విధానాలకు నిరంతరం కమ్యూనిస్టులు ముఖ్యంగా సిపిఎం పోరాడుతుందని చెప్పారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్‌ను సర్వనాశనం చేసిందని, ప్రత్యేక హోదా విభజన హామీలు, రాజధాని అభివృద్ధికి నిధులు, పోలవరం ప్రాజెక్టు, రాయలసీమ ప్యాకేజీ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఇలా ఏది కూడా ఇచ్చేది లేదు చేసేది లేదు అని కరాకండిగా నిస్సిగ్గుగా చెప్పినప్పటికీ మన రాష్ట్రంలోని బాబు ,జగన్ పవన్‌లు బిజెపితో పొత్తు పెట్టుకున్నారన్నారు. వారి స్వార్థ ప్రయోజనాల కోసం కూటమి కట్టుకున్నాయని, దేశ ప్రయోజనాలు ,రాష్ట్ర ప్రయోజనాలు తెలుగుదేశానికి వైసిపికి మాత్రం పట్టడం లేదనిఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయ్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని, పార్లమెంట్ అభ్యర్థికి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మతోన్మాదానికి వినాశకర బిజెపిని దానికి మద్దతు ఇస్తున్న టిడిపి వైసిపిలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి. నరసింహ, ఆవాజ్ కమిటీ నగర అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, సిపిఐ నాయకులు అబ్దుల్ రహమాన్, భవన నిర్మాణ కాంట్రాక్టర్ అబ్దుల్ రహమాన్ ఆవాజ్ కమిటీ నగర ఉపాధ్యక్షులు అబ్దుల్ దేశాయ్, అబ్దుల్ ,ఆవాజ్ నగర సహాయ కార్యదర్శి షేక్ నాసిర్ అహ్మద్ అన్వర్ పాల్గొన్నారు.

టిడిపిలోకి మాల మహానాడు నాయకులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన మాల మహానాడు నాయకులు మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతుల సమక్షంలో టిడిపిలో చేరారు. ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన మాల మహానాడు జిల్లా వైస్ ప్రెసిడెంట్ దళమే ప్రసాద్, మాల మహానాడు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నేగల జానీ, మాల మహానాడు టౌన్ కన్వీనర్ మేస రాజశేఖర్, మాల మహానాడు టౌన్ ప్రెసిడెంట్ నాగేళ్ల సురేష్‌లకు భూమా అఖిలప్రియ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.

మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటీసీతోపాటు

70 కుటుంబాలు చేరిక : దొర్నిపాడులో మాజీ సర్పంచ్ పాదం శ్రీనివాసులు, అంకాలు, రమేష్, మనోహర్ తో పాటు మరి కొన్ని కుటుంబాలు టిడిపిలో చేరాయి. అలాగే మాజీ ఎంపిటిసి, మాజీ మండల ఉపాధ్యక్షులు ప్రతాప్, శ్రీనివాసులు రంగ నాయకులు శేఖర్, మున్నయ్య, మాజీ ఆలయ ధర్మకర్త కృష్ణమూర్తి, నాయనా గారి రామకృష్ణుడు, పగడాల రామకృష్ణ వీరితోపాటు 70 కుటుంబాలు వైసిపి పార్టీ నుండి టిడిపిలోకి ఆళ్లగడ్డ యువ నాయకులు భూమా విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్ నాయుడు ఆధ్వర్యంలో చేరారు. వీరందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భూమా అఖిలప్రియని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్ధి సత్యం, అనంత రామ సుబ్బారెడ్డి, గంగుల పృథ్వీరాజ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన నాయకులు

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, HINDUPURAMU
H.M.O.P. 54/2023
Between:
N.Sai Bhargavi ...Petitioner
And
N.Uday Kumar ...Respondent
To
Respondent: N.Uday Kumar S/o N.Sreenivasulu, D.No:8/498, RTC Colony, Dhone Town, Nandyala District, A.P.
నోటీసు సమన్లు To The Respondent
పై SENIOR CIVIL JUDGE COURT HINDUPURAMU నందు వాది (Petitioner) మీ మీద విడాకుల కేసు గౌరవ న్యాయస్థానంలో వేసి ఉండడం వల్ల స్వతహగా మీరు గాని, Pleader ద్వారా గాని సంజాయిషి చెప్పుకొనుటకు 08/05/2024 వ తేదిన ఉదయం 10:30 గంటలకు పై తెలిపిన కోర్టు నందు హాజరై దస్తావేజులు దాఖలు చేసి, జవాబు దాఖలు చేయవలెను. పై చెప్పబడిన తేదిన మీరు హాజరు కాకుండా తప్పిన యెడల, మీ పరోక్షమందు పై కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(By order of The Court)
Sri.E.RAJA SEKHAR,
Sri.K.SUDARSAN,
Advocates for Petitioner,
Hindupuramu.

మహారాజ శ్రీ గౌరవనీయులైన స్పెషల్ మెజిస్ట్రేట్
కోర్టు :: నంద్యాల
C.C.NO.34/2019
అన్నం మద్దిలేటి. ...ఫిర్యాదిదారుడు
వర్సెస్
T.ఉదయ భాస్కర శాస్త్రి, తండ్రి. T. సోమ సుందర శాస్త్రి, H.No. 1-34-8/12, సాయిబాబా నగర్, ఆత్మకూర్ టౌన్, నంద్యాల జిల్లా. ...ప్రతివాది
ముద్దాయికి సమన్సు
పై కేసు నందు ఫిర్యాదుదారుడు ముద్దాయి పైన చెక్ బౌన్స్ కేసు (Sec.138 N.ACT) దాఖలు చేసి ఉండి ముద్దాయి అయిన మీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తేది: 1-5-2024 న ఉదయం 10.30 గంటలకు మీరు గానీ మీ తరపు వకీలు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరు కాని పక్షంలో ని పరోక్షంగా తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ.1-5-2024
ఇట్లు
K.శ్రీనివాసులు
ఫిర్యాదుదారుని అడ్వకేట్,
నంద్యాల

బిసి ఇందిరకు గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

గిద్దలూరులో టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని గిద్దలూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేసి బీసీ జనార్ధన్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి రైతుకు ఏటా రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేస్తారని,ప్రతి ఇంటికి ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండరులు అందజేస్తామన్నారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందిస్తారని, ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తారన్నారు. ఎన్నికలలో టిడిపికి ఓట్లు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు బత్తుల ప్రతాపరెడ్డి, ఆయన సతీమణి భక్తుల రామసుబ్బమ్మ, సుదర్శన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కమల్ భాష, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

నంద్యాలలో సైకిల్ ప్రభంజనం తథ్యం : టిడిపి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాలలో సైకిల్ ప్రభంజనం సృష్టిస్తుందని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఖలీల్ తెలిపారు. ఆదివారం నంద్యాల టౌన్ 24వ వార్డులో టిడిపి వార్డు ఇంచార్జ్ ఆలమూరు సాయిరాం, జ్యోతి రాయల్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. మే 13న జరిగే ఎన్నికలలో నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్‌ని, ఎంపీగా బైరెడ్డి శబరికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో 29వ వార్డు ఇంచార్జ్ మంజుల సుబ్బరాయుడు, 25వ వార్డు ఇంచార్జ్ వేద సాయినాథ్, ఖాజా హుస్సేన్, జాకీర్ హుస్సేన్, యాసిన్, కృష్ణవేణి, జయలక్ష్మి, రాధిక, మధు, గౌస్, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

40 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని హరినగరం గ్రామంలో 40 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన వెంకటమ్మ అక్రమంగా మద్యం సీసాలు విక్రయిస్తున్నారని సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసి 40 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని, ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'వైసిపితోనే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు'

ప్రజాశక్తి - రుద్రవరం : వైసిపి ప్రభుత్వంతోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, ఎన్నికల్లో ఆళ్లగడ్డ వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్ర రెడ్డి గెలిపించాలని వైసిపి సీనియర్ నాయకులు పుట్టలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్, గంధం రాఘవరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి సతీమణి సారిక కోరారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దకంబలూరు, పందిర్లపల్లి, అప్పనపల్లి, గోనంపల్లి గ్రామాలలో వారు వైసిపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆళ్లగడ్డ వైసిపి అభ్యర్థి గంగుల బిజేంద్ర రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కోటకొండ గ్రామ సర్పంచ్ డేగాని వెంకటేష్, వైసిపి నాయకులు జంగా బాలేశ్వర్ రెడ్డి, వినోద్, కాంత రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బి ఫారం అందుకున్న టిడిపి అభ్యర్థులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నంద్యాల టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలు ఆదివారం అమరావతిలో జరిగిన కార్యక్రమంలో బి ఫామ్‌లను అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరి సహకారం, సమన్వయంతో పని చేసి ఎన్నికల్లో నంద్యాల కోటపై పార్టీ జెండా ఎగరవేస్తామన్నారు. 20 ఏళ్ల కల సాకారం చేసి, గెలుపును కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆదివారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అమరావతిలో జరిగిన కార్యక్రమంలో అఖిల ప్రియ బిఫామ్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ అందరి సహకారంతో రానున్న ఎన్నికల్లో ఆళ్లగడ్డలో పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు.

చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బీ ఫామ్ అందుకుంటున్న నంద్యాల అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్

చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బీ ఫామ్ అందుకుంటున్న ఆళ్లగడ్డ అభ్యర్థి భూమా అఖిల ప్రియ

నేడు నామినేషన్ వేయనున్న భూమా అఖిలప్రియ : జనసేన, బిజెపి బలపరిచిన టిడిపి పార్టీ అభ్యర్థి భూమా అఖిల ప్రియ సోమవారం తన నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు పాల్గొని మద్దతు ఇవ్వాలని టిడిపి వర్గాలు తెలిపాయి.

విజయవంతం చేయండి : టిడిపి, జనసేన, బిజెపిల ఉమ్మడి అభ్యర్థిగా భూమా అఖిలప్రియ సోమవారం ఉదయం నామినేషన్ వేయనున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి కోరారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 9 గంటలలోపు ఆళ్లగడ్డలోని కార్యాలయానికి జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో ఇరిగెల విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు నమ్మడం లేదు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

టిడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు నమ్మడం లేదని విస్మరిస్తున్నారని నంద్యాల వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు సలీమ్ నగర్‌లో కౌన్సిలర్ చింపింగ్ బాసిద్, అదిల్, ఫైలెట్ గౌస్,పెద్ద మౌలాలి,ఆర్ ర్టీసీ ఖాన్, దాదా, జవిద్ పాఠకుల్ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించి మే 13న జరగబోవు ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, డాక్టర్ రవికృష్ణ, రాష్ట్ర డైరెక్టర్లు చంద్రశేఖర్, సునీత అమృతరాజ్, శశికళ రెడ్డి, ఎస్ఎండి రఫీ రత్నబాబు చౌదరి నంద్యాల రెండో పట్టణ అధ్యక్షుడు పున్న శేషయ్య, జేసీఎస్ కన్వీనర్లు దాల్మిల్ అమీర్ సలాం ముల్లా, వార్డు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మైనార్టీ నాయకుడు మస్తాన్ బాబు వైసిపిలో చేరిక : మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అనుచరుడు, టిడిపికి చెందిన ప్రముఖ మైనార్టీ నాయకుడు మస్తాన్ బాబు వైసిపి కండువా కప్పుకున్నారు. ఆదివారం శిల్పా నివాసంలో శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. వైసీపీ కండువాను వేసి మస్తాన్ బాబును సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజలను ఓట్లు అడుగుతున్న ఎమ్మెల్యే

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్లలోని సాయి సదన్ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన నందిపాడు బొజ్జ జమాల్ రెడ్డి కుమారుడు వివాహానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మిలు హాజరై నూతన వధూవరులు విష్ణువర్ధన్ రెడ్డి, లిఖితలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సమాజ్ వాది పార్టీని ఆదరించాలి

ప్రజాశక్తి - పాణ్యం

సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సమాజ్ వాదీ పార్టీ పోటీ చేస్తుందని, ప్రజలు ఆదరించాలని రాయలసీమ జిల్లాల ఇంచార్జీ సిద్దప్ప పాండురంగ యాదవ్ కోరారు. ఆదివారం ఆదివారం పాణ్యంలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పాణ్యం అసెంబ్లీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెరుగు శివకృష్ణ యాదవ్‌కు ప్రతి ఒక్కరూ ఓటువేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో రాయలసీమ విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ నంద్యాల జిల్లా చైర్మన్ రామినేని రాజునాయుడు, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్, నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఫరీదాబీ, నందికొట్కూరు నియోజకవర్గం అభ్యర్థి నక్కా రాజేష్, జూనియర్ న్యాయవాది ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ షర్మిల నుంచి బీ ఫారం అందుకుంటున్న హుస్సేన్ బాషా

ఆళ్లగడ్డ కాంగ్రెస్ అభ్యర్థిగా హుస్సేన్ బాషా

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరగొడ్ల హుస్సేన్ బాషను పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం పీసీసీ అధ్యక్షురాలు షర్మిల హుస్సేన్ బాషాకు బి ఫారం అందజేశారు. ఈ నెల 23వ తేదీ మంగళవారం ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హుస్సేన్ భాష నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన కాంగ్రెస్ పెద్దలకు, నంద్యాల పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వైసిపిని వీడి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్లలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డికి మండల వాల్మీకి సంఘం నాయకులు మద్దతు తెలుపుతూ టిడిపిలో చేరారు. సంఘం అధ్యక్షులు ఉలవల నరసింహులు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ జడలమ్మ గారి నాగరాజు,టి శ్రీనివాసులు, అంపినేని నరసింహులు, బేకరి వెంకటేష్, తలారి రామ సుబ్బయ్య, పసల పాములేటి, పంపినేని సత్యనారాయణ, ఉలవల బ్రదర్స్‌తో పాటు 200 కుటుంబాలు వైసిపిని వీడి టీడీపీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

తుమ్మలపెంట మైనారిటీ కార్యకర్తలు చేరిక : మండలంలోని తుమ్మలపెంట గ్రామం వైసీపీ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. బాయికాటి బ్రదర్స్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన ఆర్కాట్ గఫూర్, సిలార్, వలి, షావలి,అన్వర్, మహబూబ్ బాషా, మదర్, హాజీవలి, అబ్దుల్ ,రజకులు నాగేంద్ర తదితర 20 కుటుంబాల వారికి బిసి జనార్ధన్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీర్జాపురం యువత చేరిక : మండలంలోని మీర్జాపురం గ్రామానికి నాయకులు, కార్యకర్తలు, యువత బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. యువత వేణు (సాఫ్ట్వేర్), శుభ శేఖర్, మార్కె కృష్ణ మోహన్, సంజప్ప, మేకల రాముడు, పీక్కిలి శ్రీరాములు, రామ మూర్తి, ఆంజనేయులు, పీక్కిలి సతీష్, పీక్కిలి సుబ్బారాయుడు తదితర 15 కుటుంబాల వారికి ఆయన టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. **బనగానపల్లె :** పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కొలిమిగుండ్ల మండలం కొరుమాను పల్లె గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైసిపిని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో రాష్ట్రంలో మన ప్రజా ప్రభుత్వం ఏర్పడబోతుంది, అందరం కలిసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు. అలాగే బనగానపల్లె మండలం రామతీర్థం గ్రామానికి చెందిన తాసిల్ చిన్న మద్దిలేటి, దొరాసి మద్దిలేటి యాదవ్, తాసిల్ హనుమంతు రెడ్డి, దూది మద్దిలేటి, లాలల్ భాషా, అల్వకుండ దేవకర్ల, తాసిల్ చిన్నన్న, దేవర కొత్తూరు, దేవర సుబ్బారావు, కావేటి సుంకన్న, కావేటి బాలమద్ది, కావేటి వెంకటేశ్వర్లు, కావేటి శ్రీను, మేనగుత్తి సుధాకర్, దేవర మధు, దేవర సురేంద్ర, దేవర నరేంద్ర, తిమ్మాపురం రాజశేఖర్, తాసిల్ మనోజ్, దొరాసి మధు తదితర 35 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంబాల రామకృష్ణారెడ్డి, నాయకులు రామతీర్థం మద్దిలేటి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్లలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి

22 లోపు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని

పోస్టల్ బ్యాలెట్ కోసం ఈనెల 22వ తేదిలోపు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అదేశించారు. ఆదివారం పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై రిటర్నింగ్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారని సబ్ కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నూతనంగా జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న వారి దరఖాస్తులను ఈనెల 28వ తేదిలోపు పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ద్వారా సేకరించి విజయవాడకి పంపిస్తామని, మే 2న విజయవాడకు అన్ని జిల్లాల వారు రావడం జరుగుతుందని, అక్కడ దరఖాస్తులను ఎక్స్ఛేంజ్ చేసుకోవడం భాగంగా జిల్లా దరఖాస్తులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ప్రింటింగ్ పూర్తి అయిన అన్ఫోల్డ్ పోస్టల్ బ్యాలెట్లను వెనక్కు తీసుకొని వచ్చి ఫెసిలిటెషన్ కేంద్రాల వద్ద సంబంధిత ఉద్యోగులతో ఓటు వేయించడం జరుగుతుందన్నారు. ఓటు వేసిన తర్వాత మళ్లీ మే 10వ తేదిన విజయవాడకు వెళ్లి ఏ జిల్లాకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లను ఆ జిల్లాల కౌంటర్స్‌లో ఇచ్చి, అక్కడ జిల్లాకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లు తీసుకొని వచ్చి నియోజకవర్గాల వారీగా విభజించి పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటా మన్నారు.

అదే విధంగా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తుల కోసం వారి ఓటు ఉన్న నియోజకవర్గంలో ఫెసిలిటెషన్ ఏర్పాటు చేస్తామని అక్కడే వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. మే 3వ తేదిలోపు ఈవీఎంల కమిషనింగ్ పూర్తి చేయాలన్నారు. 8వ తేది నాటికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా అత్యవసర సర్వీసుల్లో ఉన్న వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు 17వేల పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయని, అందులో రెండు వేలు బయట జిల్లాల నుండి రావడం జరిగిం దన్నారు. నియోజకవర్గాల వారీగా ఫెసిలిటేషన్ కేంద్రం, ట్రెనింగ్ ఎక్కడ ఇస్తున్నారన్న వివరాలను తెలియజేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వడానికి, తిరిగి తీసుకువచ్చేందుకు సిబ్బందికి విధులు కేటాయించాలని డిఆర్డిఎ పిడిని కలెక్టర్ ఆదేశించారు. హోమ్ ఓటింగ్‌కు అంగీకారం తీసుకొని సోమవారంలోపు పూర్తి చేయాలన్నారు.

ఎన్నికల ప్రక్రియలో లోపాలకు తావివ్వరాదు

ఎన్నికల ప్రక్రియలో లోపాలకు తావివ్వకుండా అప్రమత్తంగా అధికారులు వ్యవహరించాలని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ సూచించారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆదోని - 146 నియోజకవర్గం సంబంధించిన స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆదివారం క్షేత్రస్థాయిలో ఆదోని సబ్ కలెక్టర్,ఆదోని ఎన్నికల అధికారి శివ్ నారాయణ్ శర్మ పరిశీలించారు. ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. పోలింగ్ ముందు రోజున ఎన్నికల సిబ్బందికి పంపిణి చేసే సమయం ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ హాసీన సుల్తానా, ఎన్నికల ఉప తాసిల్దార్ రామేశ్వర రెడ్డి, ఉప తహశీల్దార్ వీరభద్ర గౌడ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, మండల సర్వేయర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

బి ఫారం అందుకుంటున్న రాఘవేంద్ర రెడ్డి

బి ఫారం అందుకున్న రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

టిడిపి నియోజకవర్గ అభ్యర్థి ఎన్ రాఘవేంద్ర రెడ్డి ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ద్వారా బి. ఫారం అందుకున్నారు. ఆదివారం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఆయన్ను కలిసిన రాఘవేంద్ర రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి బి. ఫారం అందుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో బిసిలు అధికంగా ఉన్న నేపథ్యంలో వాల్మీకులకు టికెట్ కేటాయిచిన చంద్రబాబు నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా మంత్రాలయంలో టిడిపి జెండా ఎగరేస్తామని రాఘవేంద్ర రెడ్డి చంద్రబాబుకు భరోసా ఇచ్చారు.

విద్యార్థులను అభినందిస్తున్న దీక్ష కళాశాల యాజమాన్యం

ఇంటర్ టాపర్స్‌కు అభినందనలు

- అత్యుత్తమ ఫలితాలు హర్షణీయం : దీక్ష కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యధిక ఉత్తీర్ణత శాతంతో ప్రతిభ చాటిన దీక్ష కళాశాల విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది. ఆదివారం కళాశాల సీఈఓ బి తిరుమల రెడ్డి మాట్లాడుతూ ఈనెల 12న విడుదలైన 2023-24 ఇంటర్మీడియట్ బోర్డ్ ఫలితాలలో సైన్స్ గ్రూప్లో అత్యధిక ఉత్తీర్ణత శాతంతో పట్టణంలో అగ్రస్థానం, ఎమ్మిగనూరు ప్రాంతంలో దీక్ష కాలేజ్ విద్యార్థులు కొత్త చరిత్ర సృష్టించారన్నాయరు. టౌన్ టాపర్ల జాబితాలో దీక్ష విద్యార్థిని విద్యార్థులు నిలచారన్నారు. ద్వితీయ సంవత్సరంలో బైపిసి గ్రూప్‌లో 84% ఉత్తీర్ణతశాతంతో, ఎంపీసీ గ్రూప్‌లో 77% ఉత్తీర్ణత శాతంతో, ప్రథమ సంవత్సరంలో బైపిసి గ్రూప్‌లో 77% ఉత్తీర్ణతశాతంతో, ఎంపీసీ గ్రూప్‌లో 76% ఉత్తీర్ణతశాతంతో పట్టణంలో అత్యధిక ఉత్తీర్ణతశాతం సాధించి అగ్రస్థానంలో నిలిచిందన్నారు. 10వ తరగతిలో 45% మార్కులతో ఉత్తీర్ణులైన వారు, మొదటి సంవత్సరంలో 70% మార్కులతో, అలగే, మొదటి సంవత్సరంలో 45% మార్కులతో ఉత్తీర్ణులైన వారు, ద్వితీయ సంవత్సరంలో 75% మార్కులు సాధించి మరో చరిత్ర సృష్టించారన్నారు. టౌన్ టాపర్లుగా, ద్వితీయ సంవత్సరంలో కె. జునేర సిఈసిలో 927 మార్కులతో, ప్రథమ సంవత్సరంలో కె. సోహైల్ ఎంఈసిలో 467 మార్కులతో, హెచ్.తాసీన్ ఖతున్ సిఈసిలో 465 మార్కులతో టౌన్ టాపర్లుగా ప్రతిభను చాటారు. అలగే కాలేజ్ టాపర్లు, ద్వితీయ సంవత్సరంలో ఎస్.డి అక్షిత ఎంపీసీలో 973 మార్కులతో, ఎమ్ డి సునీత బైపిసిలో 973 మార్కులతో, ప్రథమ సంవత్సరంలో ఎం జీవిత ఎంపీసీ లో 458 మార్కులతో, బి సాయి కుమార్ బైపిసిలో 422 మార్కులతో కాలేజ్ టాపర్లుగా నిలిచి తమ ప్రతిభను చాటారన్నారు.కళాశాల సిఓఓ బి సుజనా రెడ్డి మాట్లాడుతూ, నాణ్యమైన విద్యను అందించడంలో దీక్ష కళాశాల ముందు ఉంటుందన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దీక్ష కళాశాల అధ్యాపక బృందం

బిజెపి, టిడిపి, జనసేన కూటమి నేతలపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆదోని

ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి పార్థసారథిపై టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆదివారం కేసు నమోదు అయింది. టూ టౌన్ సీఐ గోపి మాట్లా డుతూ గత శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్డీఏ అభ్యర్థి పార్థసారథి సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయగా కోడ్ ఉల్లంఘన జరిగిందని రిటర్నింగ్ అధికారి ఫిర్యాదు మేరకు విచారణలో తేలడంతో పార్థసారథితో పాటు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, గుడిసె అది కృష్ణమ్మ, సూరం భాస్కర్ రెడ్డి, బుద్ధారెడ్డి, రామచంద్ర, అప్సర్ బాష , చంద్రమౌళిపై 188 సెక్షన్ కింద కేసు నమోదు అయిందని తెలిపారు. ఐదు మంది మాత్రమే నామినేషన్ దాఖలకు వెళ్లాల్సి ఉండగా 8 మంది వెళ్లడంతో కేసు నమోదు జరిగిందని తెలిపారు.

ర్యాలీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఆదోని

ప్రమాదపు అంచుల్లో ఉన్న భూమిని కాపాడుకునేందుకు ధరిత్రీ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కాలేజీ విద్యార్థులతో నిర్వహించే ప్రదర్శన ర్యాలీని జయప్రదం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఆదివారం నాయకులు మాట్లాడుతూ ప్రకృతి, జీవావరణం, పర్యా వరణాన్ని కాపాడుకోవలసిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. పిడిఎస్ఓ జి తిరుమలేష్, పిడిఎస్‌యు కె సోమశేఖర్, హెచ్ఆర్ఎఫ్ యుజి శ్రీనివాసులు పాల్గొన్నారు.

దౌల్తాపురంలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - చిప్పగిరి : ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షికి ఓటు వేయాలని ఆదివారం వైసీపీ కో కన్వీనర్ సత్తిరెడ్డి నేమకల్లు సర్పంచ్ ప్రేమ్ కుమార్ సచివాలయ కన్వీనర్ సంగాల గిరి దౌల్తాపురం వైసిపి సీనియర్ నాయకులు సేకన్న ఆధ్వర్యంలో దౌల్తాపురం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో నేమకల్లు గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

బి ఫారం అందుకున్న వైసిపి అభ్యర్థులు

బి ఫారం అందుకుంటున్న విరుపాక్షి

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె వీరుపాక్షి ఆదివారం పార్టీ బి ఫారం అందుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేకు కాదని జెడ్పిటిసి సభ్యుడైన బి.విరుపాక్షికి పార్టి అధిష్టానం ఆలూరు ఎంఎల్ఏ అభ్యర్థిగా ప్రకటించడంతో అప్పటినుండి నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఆదివారం జిల్లా వైసిపి పార్టి కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల రీజియన్ కో ఆర్డినేటర్ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ చేతుల మీదుగా అందుకున్నారు.

ప్రజాశక్తి - మంత్రాలయం : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి తరుపున వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి బి. ఫారం అందుకున్నారు. కర్నూలులో వైసిపి జిల్లా అధ్యక్షులు సత్య నారాయణమ్మ, జిల్లా కోఆర్డినేటర్ రామ సుబ్బారెడ్డి చేతుల మీదుగా బి. ఫారం అందుకున్నారు. వైసిపి సీనియర్ నాయకులు గడ్డం రామకృష్ణ, పెద్దకడబూరు మండల వైసిపి నాయకులు రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బాల నాగిరెడ్డి తరుపున బి. ఫారం అందుకున్న పురుషోత్తం రెడ్డి

స్వామివారి సన్నిధిలో సాయి ప్రసాద్ రెడ్డి సోదరులు

చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - దేవనకొండ

మండల పరిధిలోని శ్రీ లక్ష్మీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని ఆదోని, మంత్రాలయం ఎమ్మెల్యేలు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఛైర్మెన్ హనుమంతరెడ్డి ఆలయ మర్యాదలతో వారికి స్వా గతం పలికి శాలువాలతో, పూలమాలలతో సన్మానించారు. వారు మాట్లా డుతూ తమ ఇంటి దేవుడైన కేశవ స్వామి దర్శించుకుని సోమవారం రోజు నామి నేషన్ వేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ

ప్రజాశక్తి - ఆదోని

వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ ఆదోని డివిజన్ పరిధిలోని కసాపురం ఆంజనేయస్వామి సన్నిధిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వామ్ జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ నేతల సమక్షంలో ఆదోని విభాగ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేశారు. ఆదోని పట్టణ వామ్ విభాగ్ అధ్యక్షులుగా వంకదారు శ్రీనాథ్ గుప్తా, వామ్ మహిళా విభాగం అధ్యక్షు రాలుగా వంకదారు మమతాశ్రీ నియమితులయ్యారు. ప్రమాణ స్వీకారం వామ్ అంతర్జాతీయ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ, జాతీయ అధ్యక్షురాలు జ్యోతి ప్రసాద్ సమక్షంలో వామ్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు జక్కా సుబ్బరాజు, దక్షిణాంధ్ర రాష్ట్ర మహిళా విభాగ్ అధ్యక్షురాలు సూరా శ్రీదేవి ఆధ్వర్యంలో అధికార లాంఛనాలతో జరిగిందని ప్రతినిధులు ప్రదీప్, శ్రీరాములు, వెంకటేష్, బద్రి నారాయణ తెలిపారు. ఆదోని విభాగ్ వామ్ వామ్ మహిళా విభాగం కార్యదర్శులుగా నాయకంటి రఘు, నాయకంటి శ్రీదేవి, కోశాధికారులుగా డాక్టర్ దండాల రంజిత్ కుమార్, దండాల అనూష్ ఎన్నికయ్యారన్నారు. కార్యవర్గ సభ్యులుగా కందూరి రాజగోపాల్, రాణి, బొగ్గరపు సాంబశివ, సుకన్య, ఇల్లూరు శీన, అనిత, రాచోటి విశ్వనాథ్, సుధా, పాడేగల్ సనత్, నగరకంటి వెంకటేష్, బుశెట్టి సురేష్ నియమితులయ్యారని తెలిపారు. వామ్ అధికార అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులందరికీ ప్రమాణ స్వీకార పత్రాలను, నియమాపక పత్రాలను, గుర్తింపు కార్డులను వామ్ జాతీయ, అంతర్జాతీయ నాయకులు అందజేశారు. వామ్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు జక్కా సుబ్బరాజు మాట్లాడుతూ వామ్ సంస్థ వల్ల సమాజానికి వైద్య విద్య, ఆరోగ్య, ఉపాధి, న్యాయ రక్షణ తదితర సేవలు అందిస్తున్నామన్నారు

వక్తలను అభినందిస్తున్న నేతలు

జనం కోసం జగనే రావాలి : ఎమ్మెల్యే

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న శిల్పా చక్రపాణి రెడ్డి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

రాష్ట్రంలోని జనం కోసం మళ్లీ జగనే ముఖ్యమంత్రిగా రావాలని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. ఆదివారం సున్నిపెంట కాలనీలోని రింగ్ పార్కు, బస్టాండు, అంబేద్కర్ సెంటర్, చేపల మార్కెట్, బండ్ల బజారు, పూర్ణానంద ఆశ్రయం పురవీధుల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ఆయన మాట్లాడుతూ కాలనీలో రోడ్లు, మంచినీటి సమస్యను కొంతమేరకు అధిగమించామని, రానున్న రోజుల్లో మరింత వేగవంతంగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎన్నికల్లో వైసిపి ఆదరించి, తనను గెలిపించాలని కోరారు. వైసిపి సీనియర్ నాయకులు బుడ్డ శేషారెడ్డి, కార్తీక్ రెడ్డి, స్థానిక నాయకులు వట్టి వెంకటరెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

శాతనకోట, జంగంపాడులో ధార సుధీర్ ప్రచారం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : నందికొట్కూరు మండలం శాతనకోట, జంగంపాడు గ్రామాలలో ఆదివారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధార సుధీర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్ గౌడ్, మార్కెట్యార్ వైస్ చైర్మన్ మొల్ల షరీఫ్, ఎంపిపి మురళీకృష్ణ రెడ్డి, మధు, శంకర్, రాజు, జెసిఎస్ మండల కన్వీనర్ ఓంకార్ రెడ్డి, తాలుకా కన్వీనర్ అశోక్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రవి యాదవ్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సురేష్ యాదవ్, కట్టారవి రెడ్డి, బైరెడ్డి శ్రీనివాస రెడ్డి, సలాంఖాన్, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ దార సుధీర్

అభివృద్ధి, సంక్షేమం బుగ్గన తోనే సాధ్యం
- డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి - డోన్ : డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ డోన్ పట్టణంలోని 7, 8వ వార్డులలో వైసిపి నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు. బుగ్గన రాజేంద్రనాథ్ని అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సోషల్ మీడియా కో ఆర్డినేటర్ టియు దినేష్ గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ రఫీ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్, పట్టణ యూత్ అధ్యక్షులు ఆరియ రాజ వర్ధన్, పట్టణ అధ్యక్షులు కురుకుందు హరి, కౌన్సిలర్లు నాగేంద్ర, ఆర్ట్ రమణ,సుంకన్న, నాయకులు మిట్టా రవి, పాలుట్ల రఘురాం, ఫరీద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం భానుముక్కల గ్రామంలో ఆదివారం జరిగిన వైసిపి నాయకులు డి.పుల్లయ్య కుమారుని వివాహ వేడుకలకు వైసిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు జి.రామలింగేశ్వర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ టి.నాగరాజు, నాయకులు చౌడయ్య, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాదరావు, డైరెక్టర్ గోపాల్, నాయకులు కమలాకర్, బాలునాయక్, హుస్సేన్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీ నాయకుడి కుమారుని వివాహ వేడుకల్లో రామలింగేశ్వర రెడ్డి : భానుముక్కల గ్రామం మైనార్టీ నాయకులు మజీద్ కుమారుడు ఉమర్ వివాహ వేడుకల్లో వైసీపీ మండల అధ్యక్షులు జి రామలింగేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు విజయసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రావు, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాదరావు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక
- మాజీ ఎంపిటిసితో సహా 30 కుటుంబాలు చేరిక

పార్టీలో చేరిన వారితో భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

ప్రజాశక్తి - చాగలమర్రి : మండలంలోని గొడిగేనూరు గ్రామానికి చెందిన వైసిపి మాజీ ఎంపీటీసీ శ్రీ రామకృష్ణ, మల్లేశ్వరుడు, చక్రపాణి, శ్రీరామ, రామకృష్ణ, మహేష్ లతోపాటు 30 కుటుంబాలు టిడిపిలో ఆదివారం చేరాయి. వీరికి ఆళ్లగడ్డ నియోజకవర్గ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడారు. టిడిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్ భాష మాజీ ఎంపీపీ మస్తాన్వల్లి, మైనార్టీ నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, శేఖర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, ముల్లా గఫార్, నాగూర్, కొలిమి మా భాష, సున్ని, తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు
- విజేతలుగా రుద్రవరం వృషభాలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్ల పట్టణ సమీపంలోని కొలుములపల్లి రహదారిలో చౌడేశ్వరి మాత జ్యోతి తిరుణాల మహోత్సవం పురస్కరించుకొని ఆదివారం స్థానిక శేషారెడ్డి ఉన్నత పాఠశాల ఆవరణంలో రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీల్లో కర్నూలు మండలం రుద్రవరం ఎల్లగౌడ్ వృషభాలు మొదటి స్థానంలో నిలిచి రూ.50 వేలు గెలుచుకున్నాయి. వెల్దుర్తి మండలం ఉయ్యాలవాడ సుధాకర్ వృషభాలు రూ. 40 వేలు, బండి ఆత్మకూరు మండలం ఏ కోడూరు సిఎస్ఆర్ బుల్స్ రూ. 30 వేలు, తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం రామవరం అక్షరరావు వృషభాలు రూ. 20 వేలు, బనగానపల్లె మండలం టంగుటూరు బీరం రమాదేవి వృషభాలు రూ. 10 వేలు గెలుపొందాయి. విజేతలకు రైతు సంఘం ప్రతినిధులు, దాతలు నగదు బహుమతులను అందజేశారు. ఈ పోటీలకు అనకల మహేష్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

జగత్ విఖ్యాత్ రెడ్డి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - చాగలమర్రి : ఆళ్లగడ్డ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియను గెలిపించాలని భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆదివారం చాగలమర్రిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక రాయల్ కేఫ్ వద్ద టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాషా ఆధ్వర్యంలో గజమాలతో ఘన స్వాగతం పలికారు.

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి : మాండ్ర

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాండ్ర శివానందరెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి జరుగుతుందని టిడిపి నంద్యాల పార్లమెంటు ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. నందికొట్కూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆదివారం పట్టణంలోని 7వ వార్డు ఇన్చార్జి సౌదీ చాంద్, అబ్దుల్లా, కుమార్, గని, కేజీఎన్ ఖాదర్, ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అమూల్యమైన ఓటు స్థానికుడైన గిత్త జయసూర్యకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ముత్తు జావలి, షకీల్ అహ్మద్, కుమార్, సత్తార్మియా, వహీద్, బ్యాటరీ భాష, సున్నంబటి శాలు, ధర్మారెడ్డి, పటన్ కాజా, మునాఫ్, నయీమ్, రసూల్ ఖాన్, షాలు, జావిద్, సామీర్, రఫీ, తఫిక్, బాబుజి, వహీద్, సత్తార్, మునాఫ్, కలం, హరి, ఉషనాలం, మద్దిలేటి, కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మల్లికార్జున రెడ్డి, భరత్ రెడ్డి, కళాకర్, నిమ్మకాయల రాజు, ఫటాన్ ఆఫ్రోజ్, మాబాష, పింజరి కాజా, రాజు, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు శ్రీనివాసులుని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

ఉపాధ్యాయ సేవలు చిరస్థాయిగా గుర్తుంటాయి

ప్రజాశక్తి-డోన్ : ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వెంకటసుబ్బారెడ్డిలు అన్నారు. ఆదివారం డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందినఉపాధ్యాయుడు ఎం.శ్రీనివాసులుకి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎంఇఒ–2 రామనరసప్ప, ఎస్టియు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు షబ్బార్ది, నెహ్రూనగర్ హైస్కూల్ హెచ్ఎం సురేష్ బాబు, విశ్రాంత హెచ్ఎం రామచంద్రుడులు హాజరయ్యారు. ఈ సందర్భ వారు శ్రీనివాసులు సేవలను కొనియడారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రీనివాసులుకి బంగారు ఉంగరం, నూతన వస్త్రాలు అందజేసి, శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. వారితో పాటు డోన్ మండలం ఎస్టీయు, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు, బంధుమిత్రులు సన్మానించారు.

వైసిపి గెలుపు కోసం కృషి చేయాలి

ప్రజాశక్తి - చాగలమర్రి

నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని నేలంపాడు, రాంపల్లె, చిన్నబోధనం, మద్దూరు, బ్రాహ్మణపల్లె, మల్లెవేముల, గొట్లూరు, రాజోలి, కలుగొట్లపల్లె గ్రామాల కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రతి కార్యకర్త, నాయకులు ఆయా గ్రామాలలో సైనికుల్లా పని చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ వీరభద్రుడు, పార్టీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రమణ,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, సర్పంచ్లు ప్రతాపరెడ్డి, యామా నరసమ్మ, ఈదుల సరోజమ్మ, దస్తగిరి రెడ్డి, శ్రీలత, మాజీ సర్పంచ్ మేకల రఘురామయ్య, పుల్లయ్య, బాలహుసేన్ రెడ్డి, మహబూబ్వలి, యామా నరసింహ రెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, మస్తాన్ రెడ్డి, ఓబులరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, జగదీశ్వరరెడ్డి, మల్లారెడ్డి, జ్యోతి రెడ్డి, బాబుల్రెడ్డి, శివారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

రమాదేవికి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న షర్మిల

కాంగ్రెస్లో చేరిన రమాదేవి

ప్రజాశక్తి - పగిడ్యాల

వైసిపి రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి రమాదేవి ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. న్యాయ్ యాత్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదివారం నందికొట్కూరు పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి వైఎస్ షర్మిలని కలిశారు. వైఎస్ షర్మిల రమాదేవికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ప్రశాంతంగా 'మోడల్' ప్రవేశ పరీక్షలు

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల మోడల్ స్కూల్లో 6వ తరగతి ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. ప్రిన్సిపల్ సుజన మాట్లాడుతూ 6వ తరగతికి 80 సీట్ల గాను 120 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని, పరీక్షకు 98 మంది హాజరైనట్లు తెలిపారు. 22 మంది గైర్హాజరయ్యారని అన్నారు. పరీక్షలను ఎంఇఒలు సుభాన్, మురళి మోహన్ రెడ్డి పరిశీలించినట్లు తెలిపారు.

రుద్రవరం : రుద్రవరం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. 152 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 123 మంది హాజరయ్యారని, 29 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు చెప్పారు. ఎంఇఒలు కోటయ్య, లక్ష్మీ పరీక్ష కేంద్రంను సందర్శించినట్లు తెలిపారు. జాన కిరణ్ కుమార్ డిపార్ట్మెంటు అధికారిగా పరీక్షల నిర్వాహణకు అధికారులు నియమించినట్లు తెలిపారు.

బేతంచెర్ల : మండలంలోని గోరుమానుకొండ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ప్రిన్సిపల్ మరియదాస్ తెలిపారు. 171 మంది దరఖాస్తు చేసుకోగా 152 మంది పరీక్షకు హాజరయ్యారు. 19 మంది గైర్హాజరయ్యారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పేరెంట్ కమిటీ వారు పిల్లలకు, తల్లిదండ్రులకు మజ్జిగ పంపిణీ చేశారు. చైర్మన్ రాముడు, వైస్ చైర్మన్ విజయలక్ష్మి, మెంబర్ చిన్న సుబ్బయ్య పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల చెంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి

అడవులకు సమీపంలో ఉన్న చెంచు గిరిజనులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంఘమిత్ర సేవ భారతి వైద్య బృందం నర్సా హరిత స్ఫూర్తి రెడ్డి తెలిపారు. ఆదివారం కొత్తపల్లి మండలంలోని జానాల గూడెం, బలపాలతిప్ప చెంచుగూడెంలో సంఘమిత్ర (సేవా భారతి) సేవా సమితి, నంద్యాల బయమ్పి మహిళా వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం వారు ప్రతి సంవత్సరం చెంచు గిరిజనుల వద్దకు వెళ్లి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నామని చెప్పారు. వైద్య శిబిరంలో వైద్యులు క్రాంతి భాగ్యలక్ష్మి కాదర్ బాద్ ఉదయ శంకర్ కాదర్ బాద్ సత్య శివ సుందరి సేవ భారతి సంయోజకులు వాసుదేవ రెడ్డి, సేవా ప్రముఖ్ శ్రీనివాస్ స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

టిడిపిని వీడి వైసిపిలోకి చేరిక

చిప్పగిరి : కండువా వేసి
పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి

మండల కేంద్రమైన చిప్పగిరి వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి సమక్షంలో హాలహర్వి మండలం నుంచి టిడిపికి చెందిన వారు దాదాపు 50 కుటుంబాలు వైసిపిలో చేరాయి. వారికి వైసిపి కండువా వేసి విరుపాక్షి ఆహ్వానించారు. అలాగే దేవనకొండ మండలం చెల్లి చెలిమల గ్రామం నుంచి టిడిపి నుంచి వైసీపీలోకి చేరిన వారు యాగంటి, జయన్న, శీను, బాలమది, కుమారి, లాలప్ప, రవి వీరికి వైసిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

ప్రజాశక్తి - దేవనకొండ : మండల పరిధిలోని చెల్లెల చెలిమెల టిడిపి సర్పంచ్ చిన్న రామప్ప సోదరులు యాగంటి ఆ గ్రామానికి చెందిన మరో 10 కుటుంబాలు స్థానిక వైసిపి కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. వైసిపి గెలుపుకు కృషి చేయాలని విరుపాక్షి కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి కిట్టు ,వైసిపి మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, నాయకులు టోపీ యూసుఫ్, ఉరుకుందు, రంగన్న, కబీరు, రామాంజనేయులు, అంజి, నారాయణ ఉన్నారు.

మంత్రాలయం :వైసిపిలో చేరుతున్న టిడిపి యువకులు

ప్రజాశక్తి - మంత్రాలయం : మండల పరిధిలోని మాలపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపిపి రాఘవేణమ్మతో పాటు వి. తిమ్మాపురం గ్రామానికి నరసింహారెడ్డి తమ అనుచర వర్గంతో కలిసి వైసిపి తీర్థం స్వీకరించారు. ఆదివారం మాలపల్లి గ్రామంలో టిటిడి పాలకమండలి సభ్యులు వై సీతారామిరెడ్డి వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి ఇంచార్జి విశ్వనాథ్ రెడ్డిల ఆధ్వర్యంలో వారిని వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలపల్లి సౌళ్లహళ్లి వి. తిమ్మాపురం గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి వైసిఎ లోకి చేరుతు న్నామన్నారు. మే 13వ తేదిన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బాల నాగిరెడ్డిని, ఎంపిగా అభ్యర్థి బివై రామయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

వైసిపిలో చేరి 21వ వార్డు టిడిపి యువకులు

వైసిపిలో చేరి 21వ వార్డు టిడిపి యువకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు వైసిపి కార్యాలయంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్ట నీలకంఠల సమక్షంలో 21వ వార్డ్ ఇన్చార్జి తార రాజశేఖర్, వార్డ్ సచివాలయం కన్వీనర్ షేక్ చాంద్ బాషాల ఆధ్వర్యంలో 21వ వార్డ్ టిడిపి యువకులు వసీమ్,విజయ్, ఉరుకుందు,అశోక్, రాజేష్, సత్తన్న, యునుష్,దండు వెంకటేష్ సుమారు 80 మంది వైసిపిలో చేరారు.

నూతన వధూవరులతో ప్రదీప్ రెడ్డి

వివాహ వేడుకల్లో ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం : మండల పరిధిలోని చెట్నిహల్లి, రచ్చుమర్రి గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో వైసిపి రాష్ట్ర యువ నేత వై ప్రదీప్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట చెట్నీహళ్లి గ్రామ సర్పంచి అంజినయ్య, ఉప సర్పంచ్ వీరనాగప్ప, ఎంపిటిసి రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

నేడు వైసిపి మైనారిటీల ఆత్మీయ సదస్సు

- హాజరుకానున్న బుట్టా రేణుక

- వైసిపి యూత్ అధ్యక్షుడు బందేనవాజ్

మాట్లాడుతున్న బందేనవాజ్

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండల కేంద్రమైన గోనెగండ్లలో సోమవారం వైయస్సార్ పార్టీ ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైసిపి మండల యూత్ నాయకుడు టికె బందే నవాజ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఎంపీపీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం సాయంత్రం ఐదు గంటలకు గోనెగండ్ల లోని బాషా ఫంక్షన్ హాల్లో వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని అన్నారు. ముఖ్యఅతిథిగా వైసిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక హాజరుకా నున్నారని అన్నారు. మండలంలోని ముస్లిం సోదరులందరూ ఈ కార్యక్ర మానికి హాజరై సమస్యలను బుట్టా రేణుక దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఉస్మాన్ చికెన్ రాజా కొండల ఖాసిం,కటికే మాబు,పద్మనాభం పాల్గొన్నారు.

ముగిసిన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఏపీ మోడల్ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు ఏపీ మోడల్ పాఠశాల గోనెగండ్ల ప్రిన్సిపాల్ శ్రీమతి షాహినా పర్వీన్ తెలిపారు. ఆమె మాట్లాడుతూ 80 సీట్లకు గాను 412మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వారిలో ఆదివారం నిర్వహించిన ప్రవేశపరీక్షకు 395 మంది హాజరు కాగా 17 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

మాట్లాడుతున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపల్

గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటుపై హామీ ఇవ్వాలి

- రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - దేవనకొండ

రైతు సంఘం జిల్లా
సహాయ కార్యదర్శి సూరి

హంద్రీనీవా ప్రధాన కాలువ గుండ్లకొండ వద్ద స్లూయిజ్ పి కోటకొండకు సాగునీరు ఇస్తామని ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీల ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు తమ వైఖరిని వెల్లడించి ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూరి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ డిమాండ్ పై రైతు సంఘం, రైతులు గత కొంత కాలం నుంచి మండల కేంద్రం రెవిన్యూ కార్యాలయాల దగ్గర ఆందోళనలు,ధర్నాలు చేసి మండల అధికారులకు ఈ సమస్యను పరిష్కరించండి అని వినతి పత్రం ద్వారా విన్నవించుకోవడం జరిగిందన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను పెద్ద ఎత్తున కలుపుకొని ఈ సమస్యపై కోటకొండ నుంచి దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర చేసి 30 గంటల నిరవధిక దీక్షలు కూడాచేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సమస్య పరిష్కరించి స్లూయిజ్ ఏర్పాటు చేస్తే దాదాపుగా 10 వేల ఎకరాలకు పైగా సాగునీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా గుండ్లకొండ చెరువుకు గుడిమరాళ తుమ్మలచెరువు, బంటుపల్లి నిమ్మల బండ చెరువు ,చెల్లిల చెల్లిమ్మల చెరువు ,బండ పల్లె చెరువు, కోటకొండ చిన్నోని చెరువు లకు నీళ్ల నింపడానికి కూడా ఆస్కారం ఉందన్నారు. కప్పట్రాళ్ల, కరివేముల, తెర్నేకల్ పెండింగ్ కాల్వలు పూర్తి చేయలేదన్నారు. వరుసగా కరువులు రావడంతో రైతులు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మూడు లక్షల దాకా రుణమాఫీ చేసి కరువు నష్టపరిహారం అందించి ఆత్మహత్యలు వలసలు నివారించాలని వారు డిమాండ్ చేశారు.

పేదల సంక్షేమమే జగన్ లక్ష్యం : బుట్టా రేణుక

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని వైసిపి అభ్యర్థి బుట్ట రేణుక పేర్కొన్నారు. ఆదివారం 14వ వార్డ్ పెద్ద కటిక గేరి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుట్టా రేణుక, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వై రుద్ర గౌడ్, వార్డ్ కౌన్సిలర్ ఖాసింబేగ్, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ మేలు చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని బుట్టా రేణుక విన్నవించారు. బుట్టా శివ నీలకంఠ, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మెన్ బుట్టా శారద, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, జిల్లా వక్ఫ్ బోర్డ్ ఉపాధ్యక్షులు రియాజ్ అహమ్మద్, పట్టణ అధికార ప్రతినిధి సునీల్, కౌన్సిలర్లు వాహిద్, అమానుల్లా, ఇషాక్, టౌన్ బ్యాంక్ మాజీ చెర్మెన్ బి.ఎన్. నాగరాజు, మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నందవరం: మండలంలోని కే. పేట, హెచ్.బాపురంలో వైసిపి యువ నాయకులు బుట్టా ప్రతుల్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా బుట్టా రేణుక, ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్యలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందవరం: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అడుగుతున్న బుట్టా ప్రతుల్

గృహ ప్రవేశం వేడుకల్లో ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి : మండల కేంద్రమైన చిప్పిగిరిలో స్థానిక సర్పంచ్ దాసరి గోవింద రాజులు గృహప్రవేశమునకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, వైసీపీ కన్వీనర్ మారయ్య పాల్గొన్నారు. వీరి చేతులు మీదుగా గృహప్రవేశంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభో త్సవం చేశారు. వీరికి క్రైస్తవ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. విరుపాక్షి, మారయ్య కు సర్పంచ్ దాసరి గోవిందరాజులు పుల్లదండ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలూరు జిసిఎస్ ఓబులేసు, లింగన్న, మల్లికార్జున, లాలు స్వామి, ఓలయ్య పాల్గొన్నారు.

గృహప్రవేశంలో రిబ్బన్ కట్ చేస్తున్న విరుపాక్షి, కన్వీనర్ మారయ్య

సేవ దృక్పథంతోనే రాజకీయాల్లోకి అడుగులు

ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతోనే రాజకీయాల్లోకి అడుగులు వేశానని ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్ తెలిపారు. ఆదివారం ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. తాను దశాబ్దం క్రితమే మాతృ సేవ ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించమన్నారు. వేసవి కాలములో చలివేంద్రాలు, గ్రామీణ రహదారులకు మరమ్మతులు, అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందించమన్నారు. ప్రజలకు మరింత సేవలు అందించాలంటే రాజకీయాలలోకి రావాలని కోరికతో బిజెపి పార్టీలోకి చేరమన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేసామన్నారు. చిప్పగిరి నుంచి హంద్రీనీవా కాలువకు ప్రత్యేక తూము ఏర్పాటు చేయాలని, నగర డోనా రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ నగర డోనా గ్రామం నుంచి ఆలూరు వరకు పాదయాత్ర చేశామన్నారు. వ్యవసాయ నేపథ్య కుటుంబం నుంచి వచ్చిన తనను గెలిపిస్తే ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆలూరు నియోజకవర్గంలో నెలకొన్న తాగునీరు, సాగునీటి సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించుటకు కృషి చేస్తామన్నారు.

చలివేంద్రంలో తాగునీరు అందిస్తున్న దృశ్యం

నియోజకవర్గ దశ,దిశను మారుస్తా

స్థానికుల ఉద్యోగాల కోసం పోరాడుతాం- మతోన్మాద శక్తులతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం

వాటితో అంటకాగే పార్టీలను ఓడించండి-సిపిఎం అభ్యర్థి డి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్ : ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే పాణ్యం నియోజకవర్గ దశను దిశను మారుస్తానని సిపిఎం పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ అన్నారు. ఆదివారం ఆయన షరీన్‌నగర్, రాఘవేంద్ర నగర్, బద్రీనాథ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజలను తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఆయనకు స్థానిక ప్రజలు అడుగడుగునా పూలమాలలతో, పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రజానాట్యమండలి కళాకారులు డప్పునృత్యాలతో, ఎన్నికల పాటలతో ప్రజలను మేల్కొల్పారు. ప్రజానాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన కలలు అభ్యర్థిని, కార్యకర్తలను ఆద్యంతం ఉత్సాహంగా ముందుకు నడిపించాయి. గౌస్ దేశాయి మాట్లాడుతూ... పాణ్యం నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా అధికారం చలాయించిన వారు ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం ఒరగబెట్టింది ఏదీ లేదన్నారు. అవినీతి అక్రమ సంపాదనలతో సొంత ఆస్తులను పెంచుకోవడం తప్ప చేసింది ఏమి లేదన్నారు. సామాన్యులను బెదిరించడం ఆస్తులను కొల్లగొట్టడం కబ్జాలకు పాల్పడడం, వంటి అరాచకాలే వారి ప్రవృత్తిగా మలుచుకున్నారని విమర్శించారు. అలాంటి వారికి ఓటేసి మరోసారి మనల్ని మనం తాకట్టు పెట్టుకోవద్దన్నారు. తాము అధికారంలోకి వస్తే పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలను అందుబాటులోకి తెస్తామన్న హామీలను గాల్లోకి వదిలేశారన్నారు. నియోజకవర్గంలో వందలాది మంది రైతుల వేలాది ఎకరాల భూములను సోలార్ విద్యుత్తు తయారీ కేంద్ర ఏర్పాటు పేరుతో కొల్లగొట్టి నిరుద్యోగులకు ఉపాధిని చూపడం మరిచారన్నారు. కొత్త ఉద్యోగాలు చూపకపోగా ఉన్న పరిశ్రమలలో స్థానిక నిరుద్యోగులకు అవకాశం కల్పించకుండా స్థానికేతరులతో ఉద్యోగాలు భర్తీ చేయడం దారుణం అన్నారు. తమను గెలిపిస్తే తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. పేద ప్రజలకు 32వేల ప్రభుత్వ గృహాలను నిర్మించిన ఘనత ఒక్క సిపిఎంకే దక్కుతుందన్నారు. హంద్రీ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన

కూరగాయల వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న సిపిఎం అభ్యర్థి డి గౌస్ దేశాయ్

చేపడుతుండడం ద్వారా ట్రాఫిక్ సమస్యతో పలువురు ప్రాణాలు కోల్పోయారని, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇసుక బండ్ల కార్మికులకు ఇసుక రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. షరీన్‌నగర్, రాఘవేంద్ర నగర్, బద్రీనాథ్‌నగర్‌లో స్థానికంగా ఉన్న డ్రైనేజీ వీధి దీపాల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రస్తుతం మతోన్మాద శక్తులతో దేశంలోని ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. దేశం రాష్ట్ర స్థానిక ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ సిపిఐ , ఆమ్‌ఆద్మీ పార్టీలు బలపరుస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర నాయకులు జి. రామన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ, డికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.ఆనంద్ బాబు, సిఐటియు జిల్లా నాయకులు గోపాల్, ఏసు, పార్వతయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.నగేష్ అధ్యక్షులు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, చిన్న వ్యాపారస్తుల సంఘం జిల్లా కార్యదర్శి ఎండి రఫీ, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, డివైఎఫ్ఐ నగర నాయకులు హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణ లక్ష్యం

ఎస్‌పి జి కృష్ణ కాంత్

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారని కర్నూలు జిల్లా ఎస్‌పి జి. కృష్ణ కాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు జిల్లాలోని ఎమ్మిగనూరు, పత్తికొండ సబ్ డివిజన్ లలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయిధ బలగాలైన 'సశస్త్ర సీమా బల్' సిబ్బందితో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. కోసిగి పోలీసుస్టేషన్ పరిధిలోని వందగల్ , నేలకోసిగి, కోసిగి గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. కోసిగి సిఐ ప్రసాద్, కోసిగి ఎస్సై సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఆస్పరి పోలీసుస్టేషన్ పరిధిలోని తంగరడోన, బినిగేరి , చిగిలి గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఆస్పరి సిఐ హనుమంతప్ప పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార వాహనంపై నుంచి మాట్లాడుతున్న డాక్టర్ సతీష్

లబ్ధిపొందిన వారు ఓట్లేసి గెలిపించాలి

డాక్టర్ ఎ.సతీష్ విజ్ఞప్తి

ప్రజాశక్తి సి బెళగల్

ప్రతి ఇంట పథకాలు అందుకొంటున్నారని, అందరూ ఓట్లేసి గెలిపించాలని కోడుమూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఓటర్లను కోరారు. ఆదివారం సి బెళగల్ మండలంలోని ముడుమాల, పాలదొడ్డి, కొండాపురం గ్రామాల్లో ప్రచారం హోరెత్తించారు. నవరత్నాలు అందుకున్న మీకు మళ్లీ గెలిపిస్తేనే అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మణిగాంధి, కొత్తకోట ప్రకాష్ రెడ్డి, జగదీష్ రెడ్డి, రవిరెడ్డి, గోపాల్ రెడ్డి, గోవింద్ రెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ తులసి రెడ్డి, చిన్న కొండయ్య, ముస్లిం సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ ఎం బాషా,నాగేశ్వర్ రెడ్డి, ఎంపిపి మునెప్ప, పులిరాజు, కంపాటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు వేసి బస్సులు యధావిధిగా నడిపేదెన్నడూ..!కోవిడ్ వచ్చి వెళ్లినా రోడ్లు లేక, బస్సులు లేక అవస్థలుపడుతున్నారని యధావిధిగా అభివృద్ధి చేసేదెప్పుడు అంటూ ప్రచారంలో పలువురు కోరారు. ఇదే ఏటి గడ్డకు కర్నూలు – మంత్రాలయం వరకు సుమారు 28 పల్లెలు ఉన్నాయని ఇసుక వాహనాలతో రోడ్ల దుర్భరంగా మారాయని, కోవిడ్ వచ్చాక బస్సులు లేవని గతంలో నడిచే 8 బస్సులను యాదవిధిగా పురోగతి దిశగా నడిపించాలని ప్రజలు కోరారు.

శ్రీశైలం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇస్మాయిల్

ప్రజాశక్తి - ఆత్మకూర్

శ్రీశైలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏఎస్ ఇస్మాయిల్‌ను ఎటిబికేలకు పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఈ మేరకు ఆదివారం కర్నూల్‌లో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఇస్మాయిల్‌కు కాంగ్రెస్ పార్టీ బీ ఫారం అందజేశారు. ఇస్మాయిల్ స్వగ్రామం సున్నిపెంట.మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్నారు. అధినాయకత్వం ఆయన సేవలను గుర్తించి పార్టీ టికెట్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే నామినేషన్ వేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తామని ఇస్మాయిల్ తెలిపారు.

పరీక్ష తీరును పరిశీలిస్తున్న మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్

ప్రశాంతంగా మోడల్ ప్రవేశ పరీక్ష

- మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎంవి.కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : రాష్ట్రవ్యాప్తంగా 164 ఆదర్శ పాఠశాలల్లో ఆరవ తరగతి ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎంవి.కృష్ణారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని సిరివెళ్ల ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు స్టేట్ అబ్జర్వర్‌గా, పర్యవేక్షకులుగా మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎంవి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అన్ని వసతులు కల్పించారా లేదా అనేది పరిశీలించారు. ముఖ్యంగా నీటి సౌకర్యం, బందోబస్తు, మెడికల్ ఫెసిలిటీ మొదలైనవి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం మొత్తంగా ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు 36,079 మంది దరఖాస్తు చేసుకోగా 31376 మంది విద్యార్థులు పరీక్ష రాశారన్నారు. 87 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మంచి హాజరు శాతం ఉందన్నారు. అనంతరం ఎంఇఒ శంకర్ ప్రసాద్, సిరివెళ్ల ఆదర్శ పాఠశాల హెచ్ఎం డాక్టర్ ఇస్రత్ బేగం మాట్లాడుతూ ప్రవేశ పరీక్షకు 146 మంది దరఖాస్తు చేసుకోగా 129 మంది హాజరయ్యారన్నారు. 17 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని అన్నారు.

వివేక వ్యక్తిగత జీవితంపై విమర్శలు తగవు

న్యాయం కోసమే పోరాటం : వైఎస్ షర్మిల

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వివేకానంద రెడ్డి వ్యక్తిగత జీవితంపై అధికార వైసిపి పార్టీ నేతలు విమర్శలు చేయడం తగదని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల పేర్కొన్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఎలా వివేకానంద రెడ్డి వ్యక్తిగత జీవితంపై ఆరోపణలు చేస్తారని పేర్కొన్నారు. ఆదివారం కర్నూలులో ఆమె మీడియాతో మాట్లాడారు. వివేకానంద రెడ్డి వ్యక్తిగత జీవితంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి ప్రచారాలను చేయడం ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు. వివేకానంద రెడ్డిని హత్య చేసిన పూర్తి వివరాలన్నీ సిబిఐ దగ్గర ఉన్నాయన్నారు. వివేకానందరెడ్డిని హత్య చేసిన వారు అవినాష్ రెడ్డిని హత్య చేయకముందు చేసిన తర్వాత కలిశారన్నారు. రాము ఎన్నికల కోసం వివేకానంద రెడ్డి హత్యను వాడుకోవడం లేదన్నారు. ప్రజాక్షేత్రంలో ఉన్నప్పుడు ప్రజలే తగిన తీర్పు ఇస్తారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి తనకు సోదరుడు

కర్నూలులో మీడియాతో మాట్లాడుతున్న వైఎస్. షర్మిల

అయినప్పటికే ఆస్తుల పంపకంలో అన్యాయం చేశారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కె.బాబురావు, ఎంపీ అభ్యర్థి పిజి.రాంపుల్లయ్య యాదవ్ కోడుమూరు అభ్యర్థి పరిగెల మురళీకృష్ణ, డిసిసి గౌరవాధ్యక్షులు ఉండవల్లి వెంకటన్న స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ పిసి నరసింహులు యాదవ్, జిల్లా కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం , డిసిసి ప్రధాన కార్యదర్శులు కె. సత్యనారాయణ గుప్త చంద్రశేఖర్ ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు ఇ. లాజరస్ , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్.ప్రమీల సేవాదళ్ జిల్లా అధ్యక్షులు వెంకట సుజాత లుపాల్గొన్నారు.

సంక్షోభ రాష్ట్రంగా ఏపి : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షోభ రాష్ట్రంగా మార్చారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం బనగానపల్లె పట్టణంలోని దొరకోట, రంగరాజుపేట, ఎల్ఐసి ఆఫీస్ ఏరియాలలో బిసి జనార్దన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ టిడిపికి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆయన మాట్లాడుతూ పన్నుల బాదుడుతో రాష్ట్ర ప్రజల రక్తం పీల్చి కూడా ప్రజలను ఉద్ధరించానని మాయగాడు జగన్ రెడ్డి అని విమర్శించారు. అన్న కాంటీన్, పండుగ కానుక, పెళ్లి కానుక, చంద్రన్న బీమా, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీయింబర్సమెంట్, రైతు సబ్సిడీలు, దళిత, బిసిల పథకాలు ఇలా 100 కు పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసి పేదలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన అసమర్ధ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ప్రజలు మరో 20 రోజుల్లో జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయబోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి

ఇంటింటి ప్రచారంలో టిడిపి బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్దన్‌రెడ్డి

వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, వార్డు మెంబర్లు లాయర్ నాగేంద్ర రెడ్డి, టిప్ టాప్ కలాం, రజాక్, నాయకులు రాయలసీమ సలాం, సంఘం హోటల్ హైదర్, అల్తాఫ్ హుస్సేన్, ఖాదర్ బాషా, కార్పెంటర్ షబ్బీర్, సయ్యద్ హుస్సేన్, హమ్మద్ హుస్సేన్, జనసేన నాయకులు పాల్గొన్నారు.